RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి103 పేజీలు 04 శనివారం27సెప్టెంబర్2025

## జూబ్లీహిల్స్ అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్

మన సాక్షి గొంతుక డెస్క్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అధికారిక ప్రకటన విడుదల చేసింది.సునీత పేరును ఫైనల్ చేస్తూ ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే నెల మొదటి వారంలో ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. దీంతో ముందుగానే అభ్యర్థిని ప్రకటిస్తే ప్రచారం ప్రారంభించవచ్చన్న వ్యూహంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించినట్లు తెలుస్తోంది.



## కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉగ్రరూపం

మన సాక్షి గొంతుక డెస్క్ నాకు ఓపిక నశించింది. రైతుల పొలాల్లోకి వ్యర్థజలాలను అరబిందో సంస్థ డంప్ చేస్తోంది. ఇది అక్కడి రైతుల పంట పొలాలను సర్వనాశనం చేస్తోంది. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రైతుల పంట పొలాలలో పంటలు సరిగా పండడం లేదు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఓపిక నశించింది ఒక్కరోజులోనే అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్వయంగా తాను వెళ్లి అరబిందో ఫ్యాక్టరీని తగలబెడతానని" ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.




## నలుగురు పోలీసులకు 11 ఏళ్లు జైలు శిక్ష



మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడులో 2019లో మదురైకు చెందిన 17 ఏళ్ల ముత్తు కార్తీక్‌ను ఒక క్రిమినల్ కేసులో విచారణ కోసం ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణ సందర్భంగా ఆ యువకుడ్ని కస్టడీలో పోలీసులు దారుణంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన కార్తీక్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.కాగా, కుమారుడి కస్టడీ మరణంపై కార్తిక్ తల్లి మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్‌ను ఆశ్రయించింది. దీంతో ఈ కేసు దర్యాప్తును సీబీ-సీఐడీకి కోర్టు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ అలెక్స్ రాజ్, కానిస్టేబుల్స్ సతీష్, రవి, రవిచంద్రన్‌పై అభియోగాలు నమోదు చేశారు. ఆరేళ్ల విచారణ తర్వాత మదురై జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జోసెఫ్ జాయ్ సంచలన తీర్పు ఇచ్చారు. యువకుడి కస్టడీ డెత్ కేసులో ఆ నలుగురు పోలీసులను దోషులుగా నిర్ధారించారు. వారికి 11 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధించారు.

## తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి.



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. 1994 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ ఛీఫ్గా ఉన్నారు. ఈమేరకు సీఎం రేవంత్రెడ్డి చేతుల మీదుగా ఆయన అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకున్నారు

## లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ లై డిటెక్టర్ టెస్ట్‌కు తాను సిద్ధం.. రేవంత్ సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. రియల్ ఎస్టేట్ పడిపోవడానికి హైడ్రానే కారణమంటూ కేటీఆర్ దుయ్యబట్టారు."మెట్రోపై ప్రభుత్వ నిర్ణయం బాధ్యతారాహిత్యం. మా హయాంలో మెట్రోకు మరింత ఊతమిచ్చాం. మెట్రో తొలి దశను మూడేళ్లలో పూర్తి చేశాం. మెట్రోకు రూ.900 కోట్లు రుణం కూడా ఇచ్చాం. మేం ఉన్నప్పుడు మెట్రోలో రద్దీ ఎక్కువగా ఉండేది. ఎయిర్‌పోర్టు వరకు విస్తరించాలని గతంలో నిర్ణయించాం. రేవంత్ రాగానే మా ప్రతిపాదనలు రద్దు చేశారు. నిర్మాణం చేపట్టి ఉంటే ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యేది" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు

## బీసీలకు 42% కోటా

### జీవో రిలీజ్ చేసిన రేవంత్ సర్కార్




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరోసారి రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు బిసి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే జీవో నంబర్ 9 విడుదల కాగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే దశలో ఉంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించడంతో, ఈ నిర్ణయం అత్యవసరంగా మారింది.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని// పెద్దపల్లి జిల్లా.లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజ ర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్ట రేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రయ శ్రీ హర్ష మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడకులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పార దర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు. జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల. దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యులు అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం
# పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 26 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అయిత పరంజ్యోతి ఈ సందర్భంగా తను మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోస, భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకొని రాక్షస రజాకాల్ రా భూస్వాములను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఐత పరంజ్యోతి తో పాటు చేగుంట గ్రామ అధ్యక్షుడు శంకర్, ఉప అధ్యక్షుడు యాదగిరి,రవి,బాలయ్య,సాదుల్ల,రాజు , శ్రీధర్, సాయిబాబా,శరత్,నర్సింలు,నవీన్,సంపత్, తదితరులు పాల్గొన్నారు

# నస్పూర్ జిల్లా సమీకృత కార్యాలయంలో చాకలి చిట్యాల ఐలమ్మ గారి 130వ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా జిల్లా పాలన అధికారి కుమార్ దీపక్ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు, పాల్గొని రజకుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం కుమార్ దీప క్ గారి కి ఇవ్వడం జరిగింది. మంచిర్యాల జిల్లాలో 180 శాతం కుల వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్నారు రజకులు తీవ్ర వెనుకబడి ఉన్నారని తెలుపుతూ ఇప్పటికీ గ్రామాల్లో సాంప్రదాయాలు కట్టుబాట్లు తీవ్రంగా కొనసాగుతూనే ఉన్నాయి. నేటికీ గ్రామాలలో గ్రామదేవతలకు మరియు పుణ్య కార్యాలకు మరియు కర్మ కార్యక్రమాలకు రజకుల అవసరము ఎంతైనా ఉన్నది రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి స్థానిక సంస్థలలో విద్యా వైద్య ఉద్యోగ ప్రాధాన్యత భద్రత కల్పించాలని కోరుతున్నాము. గ్రామీణ ప్రాంతాల నుండి బీసీ రిజర్వేషన్లపై రజకులకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నాము.నేటికీ రజకులు గ్రామాలలో వాగుల లో కుంటలలో కులవృత్తి చేసుకోవడం జరుగుతుంది కానీ ఇప్పటివరకు గ్రామాలలో కూడా ధోబి ఘాట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. రజకుల ఇనాం భూములకు రక్షణ కల్పించాలని కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి మోపెడ్ వాహనాలు రజక సొసైటీలకు రుణాలు ఇవ్వాలని గత ప్రభుత్వం 94 జీవో విడుదల చేసి నా 141 మున్సిపాలిటీలలో మోడ్రన్ దోబిగాట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. నస్పూర్ మున్సిపాలిటీలో మోడ్రన్ దోబిగాట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. నేటి వరకు మందమర్రి మంచిర్యాల 300 పిల్లర్లు లేచి స్లాబ్ వరకు వచ్చి ఆగి ఉన్నది వాటిని వెంటనే నిర్మించి రజకుల జీవితాలలో వెలుగు నింపాలని కోరుతున్నాము ప్రమాదవశాత్తు చనిపోయిన రజక కుటుంబాలకు 10 లక్షల ఎక్స్రేస్ ఏర్పాటు చేయాలని స్థానిక లాండ్రీ షాపుల విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగినప్పుడు ప్రభుత్వము దానికి బాధ్యత వహించాలని మూడు లక్షల వరకు నష్టపరిహారం అందే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నాము రజకులకు ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీఏలో రజకులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని రజక కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ప్రత్యేక రిజర్వేషన్ కల్పించే రజక కులస్తులకు ఎస్సీ ఎస్టీ మాదిగా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజక కులస్తులకు అభివృద్ధి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కె చందర్, మందమర్రి మండల అధ్యక్షుడు పైతర ఓదెలు, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు నడిగోట తిరుపతి, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్ల వెంకరెడ్డి జాతీయ కార్యదర్శి



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతంరంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 26 (మన సాక్షి గొంతుక:చండీగఢ్‌లో సెప్టెంబర్ 21 నుండి 25 వరకు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మహాసభలలో కామ్రేడ్ పల్ల వెంకరెడ్డి ఏకగ్రీవంగా జాతీయ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ ఎన్నికతో పార్టీ కార్యకర్తల్లో ఆనందం నెలకొంది.జాతీయ స్థాయిలో ప్రధాన బాధ్యతలు స్వీకరించిన పల్ల వెంకరెడ్డిని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘనంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూలదండలతో సత్కరించారు. నినాదాలతో ఎయిర్‌పోర్టు మారుమోగింది.అలాగే ఇదే మహాసభలలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్యను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. దీనితో జిల్లా పార్టీ శక్తి మరింత బలపడిందని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ, మహాసభలకు హాజరైన ఎమ్మెల్సీ సత్యమన్న, పానుగంటి పర్వతాలు, పుస్తకాల నర్సింగ్ రావు, కె రామస్వామి, టి రామకృష్ణ వంటి నాయకులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఐక్యతకు ఈ మహాసభలు కొత్త బాటలు చూపించాయని ఆయన పేర్కొన్నారు.మండల కార్యదర్శి నర్రగిరి శంషాబాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె చందు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ కలిసి మాట్లాడుతూ, పల్ల వెంకరెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం రంగారెడ్డి జిల్లాకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. జంగయ్య ఎంపిక కూడా జిల్లాకు మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## 130 వ చాకలి ఐలమ్మ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన ఆర్ ఎఫ్ సి ఎల్ ఎఫ్ సి ఐ రజక సంఘం

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//ఆర్ ఎఫ్ ఎల్ ఎఫ్ సి ఐ గేటు అందు చాకలి ఐలమ్మ 130వ జయంతిచిత్రపటానికి పూలమాలలు వేసి. కేకు కటింగ్ చేసి ఘనంగా స్వీట్లు పంపిణీ చేస్తూ అన్ని కుల సంఘాల అన్ని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 130 జయంతి కార్యక్రమం ఎఫ్ సి ఐ ఆర్ ఎఫ్ సి ఎల్ రజక సంఘం పాలడుగుల కనకరాజు మల్లయ్య కనుకయ్య కృష్ణ శ్రీనివాస్ భూమయ్య శంకర్ పొన్నం రాజన్న గౌడ్ కృష్ణ స్వామి బొట్ల స్వామి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# బీసీ భవన్ ను వెంటనే పూర్తి చేయాలి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 26 హైదరాబాద్ గత ప్రభుత్వంలో బీసీ భవన్ కోసం ఎన్టీఆర్ సర్కిల్ లో సుమారు రెండు ఎకరాల స్థలం కేటాయించి రెండు కోట్ల రూపాయలను మంజూరు చేసి నిర్మాణం చేశారు.ప్రముఖ హీరో జూనియర్ ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న భవాని ప్రతి బృందం పరిశీలించినది కానీ ఇ భవన్ అసంపూర్తి నిర్మాణంతో ఆగిపోయి ఉన్నది కనుక ప్రస్తుతం ప్రభుత్వం మరో రెండు కోట్ల రూపాయల కేటాయించి బీసీ భవన్ ను బీసీలకు వినియోగంలోకి తీసక రావాలని. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరినారు. రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు గాదె లక్ష్మీనారాయణ. నూనె శశిధర్. సూర్యాపేట జిల్లా నాయకులు. పిల్లట్ల కనకయ్య. పెనుగుర్తి వెంకటరమణ చారి. నీగిడాల వీరయ్య. వాడపల్లి యాకయ్య . మహేంద్ర.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# పేరెంట్స్ మీటింగ్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపెల్లి లో శుక్రవారం రోజున పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాలు ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపెల్లి లో మీటింగ్ కి తల్లిదండ్రులు హాజరై వారి విద్యార్థుల మార్కులు హాజరును అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు లంచ్ బాక్స్ తో పాటు వాటర్ బాటిల్ ఇచ్చి పంపాలని విద్యార్థులకు చెడు అలవాట్లు బారిన పడకుండా చూడాలని ఇంటిదగ్గర హెూం వర్క్ చేపించాలని తల్లిదండ్రులకు సూచించరు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటిదగ్గర చదివిస్తామని చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతామని చెబుతూ కళాశాల ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కళాశాల అధ్యాపకులు రమేష్ రత్నాకర్ ప్రసాద్ లక్ష్మణ్ తిరుపతి బాలరాజు రాజు శ్రీనివాస్ నాగలక్ష్మి రాజశేఖర్ సంతోష్ కుమార్ మరియు స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్ పాల్గొన్నారు తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

# చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే మా లక్ష్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 26(మన సాక్షి గొంతుక):దూద్‌బౌలీలోని అశ్రిత గర్ల్స్ హోమ్‌లో ఈరోజు తల్లిదండ్రుల సమావేశం, లైఫ్ స్కిల్ సెషన్,బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వర్ణ మేడమ్, శ్యామ్ సర్, స్థానిక మహిళా సభ సభ్యులు, సిటీ డెస్క్ ఫ్యూచర్ మేనేజర్ సమర్థ్ సర్, సాహస్ ఎన్జీవో ప్రతినిధులు మౌనిక , సహస్ర పాల్గొన్నారు. లైఫ్ స్కిల్ సెషన్,మొదటిగా సమర్థ్ సర్ పిల్లలతో చర్చిస్తూ జేజే చట్టం 2015 గురించి వివరించారు. దాని నిబంధనల మధ్య తేడాలను, లక్ష్య నిర్ధారణ ప్రాముఖ్యతను చెప్పారు. అలాగే రాజ్యాంగం, దాని మూలక సూత్రాలు, నేతల పాత్ర, ప్రీఅంబుల్‌లోని ప్రతీ అంశం అర్థాన్ని సులభంగా వివరించారు. ఈ సెషన్‌లో పిల్లలు చురుకుగా స్పందించి ప్రశ్నలు అడిగారు.సుస్థిరమైన రుతుక్రమ శుభ్రతపై అవగాహనసాహస్ ఎన్జీవో ప్రతినిధులు మౌనిక, సహస్ర మేడమ్స్ సానిటరీ ప్యాడ్స్, క్లాత్ ప్యాడ్స్, సిలికాన్ కప్స్ వాడుక, ప్రయోజనాలపై వివరణ ఇచ్చారు. తల్లిదండ్రులు, పిల్లలు ఈ సెషన్‌ను ఎంతో ఉపయోగకరంగా భావించారు. చాలామంది క్లాత్ ప్యాడ్స్ వాడటంపై ఆసక్తి చూపారు.తల్లిదండ్రుల సమావేశంతరువాత తల్లిదండ్రుల సమావేశం జరిగింది. తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని, విద్య ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఒక తల్లిదండ్రి పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో విద్యే ప్రధాన భూమిక వహిస్తుందని పేర్కొన్నారు.స్వర్ణ మేడమ్ తన జీవిత ప్రయాణాన్ని పిల్లలతో పంచుకున్నారు. సింగిల్ పేరెంట్‌గా ఎదుర్కొన్న కష్టాలు, కఠోర శ్రమతో సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి చేరుకున్న తీరు వివరించారు. ఆమె కథ పిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని నింపింది.శ్యామ్ సర్ అశ్రిత హోమ్‌కు తాను ఇస్తున్న సహకారాన్ని వివరించి, భవిష్యత్తులోనూ పిల్లలకు, సంస్థకు పూర్తి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.అతిథులను షాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. విద్యార్థులు లైఫ్ స్కిల్ సెషన్‌లో నేర్చుకున్న విషయాలను పంచుకున్నారు. నజ్మా , శివమ్మ,తల్లిదండ్రులు, విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించారు.చివరగా ప్రోగ్రాం మేనేజర్ పర్వతాలు  అనిత  ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అశ్రిత టీమ్, ఎస్ఐ, మహిళా సభ సభ్యులు, అతిథులు అందరూ కలిసి బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో నేడు రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) 130వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కాలకోట సత్యం,ఉపాధ్యక్షులు శాతల్ల తిరుపతి,రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,కట్కూరి రామయ్య,శాతల్ల భూమయ్య, ఒగులపురం నర్సయ్య,నేరెళ్ల చంద్రయ్య,శాతల్ల మహేష్, రామడుగు రఘుపతి,కట్కూరి మహేష్,రామడుగు తిరుపతి, శాతల్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి శుభాకాంక్షలు

కాంపెల్లి హనుమడ్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుక్రవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు



# గ్రీన్ ఇండియా లో భాగంగా ప్రతి గుడిలో జమ్మి చెట్టు నాటాలి

సెప్టెంబర్26మన సాక్షి గొంతుకయాదగిరిగుట్ట లో రథ మండపాల వద్ద,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ముక్కెర్ల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుడికో జమ్మి చెట్టు నాటే కార్యక్రమంలో పాల్గొని,జమ్మి చెట్టును నాటిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య,హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు మాధురి వెంకటేష్,హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్,చెప్యాల రాజేశ్వర్ రావు,హరితసేన ఆకుల గణేష్,శరశి రాజేష్,హరిబాబు,నవీన్,వెంకటేష్, మచ్చ భరత్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కేంద్రంలో 130వ జయంతి కార్యక్రమం శుక్రవారం రోజున నిర్వహించగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు ఆరెల్ల భాస్కర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట రజక సంఘం అధ్యక్షులు దేవరకొండ వెంకటేష్ ,బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,రజక సంఘం నాయకులు,వెంకటయ్య, బలరాం, శ్రీనివాస్, నర్సయ్య, రమేష్, నాగరాజు, క్రాంతి, మహేష్, బాను, నరేందర్, బిజెపి నాయకులు చక్రపాణి,కనకయ్య, భాస్కర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనం



సెప్టెంబర్26మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి ఆలయం లో ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి గా దర్శనం ఇచ్చారు,ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు కుంకుమ పూజ జరిపించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి,మనోహర్ లాల్,ఎద్దు మత్యగిరి,కోల లక్ష్మయ్య, అమ్మవారి సేవ యువజన సంఘం సభ్యులు,గట్టు విశాల్, సూర్య,మహేశ్,బండారి సాయి,కృష్ణ,లోడి ప్రదీప్, ధనరాజ్,పవన్,లోడి సాయి కుమార్,సాయి చరణ్,లోడి వినోద్,లోడి మణికంఠ, ఎల్మనేటి మత్యగిరి,పాశం మణికంఠ,శిగ సాయిరాం,నాతి పవన్,కోరె దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# తనదైన శైలిలో సమస్యలు పరిష్కరిస్తున్న ఎస్సై వీరేందర్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల కేంద్రంలోని చింతకాని రోడ్డు మరియు చింతకాని జగన్నాధపురం రోడ్డులో గత కొంతకాలంగా రోడ్డుపై గుంతలు ఏర్పడి సిసి రోడ్డులోని ఇనుప సువ్వలు బయటపడి ప్రమాదకరంగా మారాయి. వాహనదారుల అవస్థలు గ్రహించిన చింతకాని ఎస్ఐ వీరేందర్ సిమెంట్ కాంక్రీట్ తో గుంతలు పూర్తించారు. చింతకాని మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో మండల ప్రజలకు అన్ని విధాలుగా సోషల్ రెస్పాన్స్ తీసుకొని మండల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఎస్సై వీరేంద్ర సేవలను మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మత్స్యకారులకు..అండగా ఉండాలని వినతిపత్రం





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రావిరాల గ్రామానికి చెందిన... పాశం నరసింహరావుకి.. మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుసాయికుమార్ ఆధ్వర్యంలో..తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా.. బాధ్యతలు తీసుకున్న పాశం నరసింహారావు సందర్భంగా.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో... మత్స్యకారుల సమస్యలపై.. పాశం నరసింహారావు మత్స్యకారుల డిపార్ట్మెంట్ పూర్ణిమకి, వినతి పత్రం అందజేస్తూ.. పాశం నరసింహారావు మాట్లాడుతూ... మత్స్యకారులకు సంబంధించి మాట్లాడుతూ.. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి అవకాశాలు వచ్చిన తెలియజేయాలని కోరారు మత్స్యకారుల ఆఫీసర్ పూర్ణిమ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇలాంటి విషయం పైన అయినా సరే.. మాకు తెలిసిన వెంటనే. మత్స్యకారులకు వలలు కావచ్చు. గంగపుత్రులకు ఎలాంటివి వచ్చిన కూడా మీకు తెలియజేస్తామని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మత్స్యకారుల ఆఫీసర్ పూర్ణిమ తెలియజేశారు నూతనంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ బాధ్యతలు చేపట్టిన పాశం నరసింహ రావు కి ఘనంగా.. సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకులు సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగిన ఈ మెగా సమావేశాన్ని బోనకల్ మండలంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు.కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోనకల్ మండల ఎస్సై పొదిలి వెంకన్న, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మరియు ఏఏపిసి చైర్మన్ యార్లగడ్డ శాంతమ్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క విద్యారంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వారు అందిస్తున్న సదుపాయాలను, తల్లిదండ్రులకు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటుతో ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలకు రిపేర్లకు అందించిన నిధులు గురించి, తరగతి గదులలో సీసీ కెమెరాలను అమర్చడం దానిని పర్యవేక్షించడం కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి తద్వారా కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని తెలిపారు. అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు సిబ్బందికి అమలులోకి తెచ్చిన ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయడం వలన హాజరు శాతం పెరిగిందని పీడబ్ల్యూ /ఖాన్ అకాడమిలతో చేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఐఐటి జేఈఈ/ఎప్ సెట్/నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ఇంటర్ బోర్డు అందిస్తున్న ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,ఈ విధమైన పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది అని అన్నారు.మండల ఎస్సై పొదిల వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు దూరం చేయొద్దని వారి ప్రవర్తనను గమనించమని చక్కగా చదువుకోవడానికి అవసరమైన పరిస్థితులను తల్లిదండ్రులు ఇంటి వద్ద కల్పించాలని సూచించారు. ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాశాల సిబ్బంది విద్యార్థులకు కోసం శ్రమిస్తున్నారు తల్లిదండ్రులు వారికి సహకారం అందించి తోడ్పడాలని సూచించారు.ప్రతిరోజు కొంత సమయం తమ పిల్లల కోసం కేటాయించాలని కోరారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని వారికి ఒత్తిడి ఎదురైతే సంప్రదించాల్సిన టెలిమానస్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు.ఆరోగ్యపరంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.ఏఏ పీసీ చైర్మన్ యార్లగడ్డ శాంతమ్మ మాట్లాడుతూ తను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని,అని తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని తెలుసుకోవాలని అన్నారు.మన బోనకల్ కళాశాలకు ఏ ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మేటి ర్యాంకులు వచ్చాయని,అడ్మిషన్స్ పెంచడం ద్వారా కళాశాల బలోపేతం అవుతుందని తల్లిదండ్రులకు వివరించారు ఈ కళాశాలలో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు.కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చూడాలని సాయంత్ర సమయంలో ఏ విధంగా వారితో మాట్లాడాలో వారు చదువును ఏ విధంగా గమనించాలో సూచనలు చేశారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు మొదటి సంవత్సరంలో ఎలా ఉన్నారు తర్వాత ప్రిన్సిపల్, అధ్యాపకులు సూచనల ద్వారా మంచి మార్కులు మరియు విద్యార్థులకు ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చారని మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా పిల్లలకు ఎలాంటి హెూంవర్కు ఇస్తున్నారు. తల్లిదండ్రులకు తెలిసే విధంగా చేయమని సలహాలు సూచనలు ఇచ్చారు.పిల్లల పట్ల కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు పడుతున్న శ్రమను,శ్రద్ధను తల్లిదండ్రులు కొనియాడారు.పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో బతకమ్మ సంబరాలను ఆటపాటలతో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్, పి.లక్ష్మీకాంతం,డి.పద్మావతి,వి. రామకృష్ణ,యం.రమేష్,యస్. రాజేంద్ర,జి.ప్రియ కుమార్,ఏ యూఎం కృష్ణ,కె.శాంతి ప్రియ,యు డి సీ మదర్,జస్వంత్,బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల బారిన గాదిర్యాల్ -రాకపోకలు స్తంభం



మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 26 మహమ్మదాబాద్ ప్రతినిధి:మహమ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామం పరిసరాలు ఎడతెరిపి లేని వర్షాల కారణంగా జలమయం అయ్యాయి. కొత్త చెరువు, ఊర చెరువు పొంగిపొర్లడంతో గ్రామానికి ఆనుకుని ఉన్న రహదారులు నీటితో మునిగి రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. గాధిర్యాల్ %-% మొకార్లబాద్, గాధిర్యాల్ %-% రహదారి బందు, గాధిర్యాల్ గేట్ %-% రహదారి బందు, ఆముదాలగడ్డ తాండాకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోవడంతో ప్రజలు దిగ్బంధంలో చిక్కుకున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "వర్షాకాలం వస్తే ప్రతిసారి ఇదే ఇబ్బంది ఎదురవుతోంది. అత్యవసర సేవల కోసం బయటకు వెళ్లడం కష్టమవుతోంది. గాధిర్యాల్ %-% గాధిర్యాల్ గేట్ మధ్య వంతెన నిర్మాణం అత్యవసరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా రోజువారీ పనులు, వ్యవసాయ కార్యకలాపాలు స్తంభించాయి. జీవనోపాధి దెబ్బతిన్నదని తెలిపారు.అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా వంతెన నిర్మాణం, రహదారుల మరమ్మత్తు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల అవసరమని కోరుతున్నారు. "ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులు వస్తున్నాయి. శాశ్వత పరిష్కారం కోసం అధికారులు ముందుకు రావాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ప్రస్తుతం నీటి మట్టం తగ్గకపోవడంతో రహదారులు ఉపయోగానికి పనికిరావడం లేదు. అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నప్పటికీ తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ వరదల ప్రభావం గాధిర్యాల్‌తో పాటు పరిసర గ్రామాలపై కూడా తీవ్రంగా పడింది.



## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం

( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ....చాకలి ఐలమ్మ పోరాటం కేవలం వ్యక్తిగత పోరాటం కాదని, అది నిజాం పాలన, దొరల పెత్తనంపై తెలంగాణ సమాజం చేసిన సబ్బండ వర్గాల తిరుగుబాటుకు ప్రతీక అని చాకలి యాదయ్య కొనియాడారు.?తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మహేశ్వరంలో లో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ... ఐలమ్మ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను, అందులో ఐలమ్మ వంటి వీరవనితల పాత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కుల సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై మున్సిపల్ కమిషనర్ ఉక్కు పాదం



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ ఎన్జీవోస్ కాలనీ లో ఆటో స్టాండ్ దగ్గర్లో ఓ స్థల యజమాని తన నూతన ఇంటి నిర్మాణం కొరకు ముందుగా మురికి కాలువను మున్సిపాలిటీ పరిమిషన్ లేకుండా డ్రైనేజీ కాలవను ఉన్న ప్లేస్ కంటే రెండున్నర అడుగులు ముందు జరిపి డ్రైనేజీ కాలవను సుమారు 30,000 వ్యాయామంతో రెండున్నర అడుగులు ఆక్రమించగా నిర్మించాడు.దీనివల్ల డ్రైనేజీ కాల్వ ద్వారా పైనుండి వచ్చే మురుగునీరు కాలువ ద్వారా ప్రవహించకుండా ఒక అడ్డుకట్టగా మారడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని స్థానికులు కొన్నిరోజుల క్రితం మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్కు ఫిర్యాదు చేయగా మున్సిపల్ సిబ్బందిచే ఆక్రమ మురికి కాలువ నిర్మాణాన్ని కూల్చివేశారు.మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఎలాంటి ఆక్రమణలు గురైనను మరియు పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణం,కట్టడాలు చేపట్టిన వాటిని కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## ఇది దశాబ్దాల సమస్య పట్టించుకునే వారు కరువు అయ్యారు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం మూలుగుమడు నుండి ఇనగాలి గ్రామం మద్యలో ఈ వాగు ఉంటుంది.ఇది చిన్నపాటి వర్షానికి కూడా ఇది అలుగు పోస్తుంది.అదే పెద్ద వర్షం ఐతే ఒక మనిషి లోతు నీళ్ళు వస్తాయి.దానివల్ల మూలుగుమడు నుండి గంపలగూడెం రాకపోకలు ముసుకుపోతాయి.ఇది దశాబ్దాల సమస్య పట్టించుకునే వారు కరువు అయ్యారు అని ప్రభుత్వ అధికారులు ఈ సమస్యకు త్వరగా పరిష్కారం చూపండి అని కోరుతున్న ములుగుమాడు మరియు ఇనగాలి గ్రామ ప్రజలు ప్రజలు.




మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని// కార్పొరేషన్ ఏరియా 22.23 కొత్త డివిజన్ అన్నపూర్ణ సదా పూర్ణే. శంకర ప్రాణవల్లభే. జ్ఞాన వైరాగ్య సిద్దు. దుర్గమాత మండపం ఆరు రోజులు శుక్రవారం లక్ష్మీ పూజ కుంకుమ పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కోట రజిత నల్లాల స్వరూప శ్యామల జ్యోతి లక్ష్మి తదితరలు మహిళలమణులు వారి అందరికి అమ్మ దీవెన ఎల్లవేళలా ఉండాలి అని దీవించిన సంజయ్ భవానీ మరియు ఆర్గనైజర్ సభ్యులు కోట రాజిరెడ్డి, నీలి రాజ్కుమార్, నల్లాల ప్రణీత్. బయ్యాపు ప్రభంజన్ రెడ్డి, తండా ఉపేందర్, అజయ్, విష్ణు , హర్ష గార్లు.

## దినచర్యలో భజనలకు స్థానం ఇవ్వండి



షాద్ నగర్ సెప్టెంబర్ 26(మన సాక్షి గొంతుక )"భజన అనేది కేవలం సంగీతం కాదు, మనసును మలిచే ఆధ్యాత్మిక యోగం" అని శ్రీవాణి సాంస్కృతిక సంస్థ కొందుర్గు మండల శాఖ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీవాణి సంస్థ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట శ్రీ భవానీ మాత ఆలయంలో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల భాగంగా గురువారం సాయంత్రం ఘనంగా హరినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏలికట్ట శ్రీ భవానీ మాత ఆలయం ఆవరణలో భక్తులంతా కలిసి భజనలలో తలమునకలయ్యారు. శ్రీమాతను అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం హరినామ ఘోషలతో మారుమోగి భక్తి తరంగమై విరాజిల్లింది.శ్రీవాణి కమిటీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ... "రోజువారీ జీవితంలో నిత్యం భజనలకు ప్రాధాన్యం ఇస్తే ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుంది. హరినామ సంకీర్తన ద్వారా కలిగే ఆత్మీయత అంతరంగానికి శాంతి, జీవితానికి సద్బుద్ధి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రామనామం రెండు అక్షరాలుగా చిన్నదే అయినా లోకానికి అపారమైన మంగళాన్ని అందిస్తుంది. భక్తులు ప్రేమతో ధ్యానిస్తే అనేక సద్వర్గములు లభిస్తాయి.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అమ్మవారి గర్భగృహంలో దీపారాధన చేసి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులందరూ జపమాలలో రామనామాన్ని జపిస్తూ ఆలయంలో సాంప్రదాయ భజన బృందం పాటలకు అడుగులు వేసి నృత్యరూపంలో భక్తి వ్యక్తపరిచారు.అనంతరం కమిటీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... "ఇప్పటి యుగంలో కల్లోలాలు, మానసిక ఒత్తిడులు అధికమైపోతున్న తరుణంలో ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో కొంతసేపు అయినా భజనలకు సమయాన్ని కేటాయించాలి. భజనలో లీనమయ్యే వారికి భగవత్సన్నిధి లభిస్తుంది. నిజమైన ఆధ్యాత్మిక మార్గం భజనే" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవాణి సాంస్కృతిక సంస్థ కొందుర్గు కమిటీ సభ్యులు, నర్సింలు, గౌరి శంకర్, శివ శంకర్, రాజు, భీమయ్య, ఎస్ రాజు, పవన్ కుమార్, సురేందర్, మహేందర్, నందు, హరిదర్, శివ, పరంధాములు గౌడ్, ఇస్తారి, ఆలయ కమిటీ పెద్దలు, భక్తజనులు విశాలంగా పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలలో
# పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి.

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:)తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆర్.కె. పురం డివిజన్‌లోని బాబు జగ్జీవన్ రావ్ ( బి జె ఆర్) భవన్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరువలేనిది,చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ వేడుకల్లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూన్న గణేష్ నేత,చిలుక ఉపేందర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,బొడ్డుపల్లి మహేందర్,జ్ఞానేశ్వర్ యాదవ్,పగడాల శ్రీశైలం,రామకృష్ణ గౌడ్,బొడ్డుపల్లి నగేష్,అంజి,డల్లి,నర్సింహ చారి,కిట్టు,అనీల్ సహా రాష్ట్ర నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## డబల్ బెడ్ రూమ్ ల పోరాటానికి వివిధ పార్టీల
# సంఘీభావం...

మన సాక్షి గొంతుక /తొర్రూరు సెప్టెంబర్ 26.తోరూరు డివిజన్ కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం 8వ రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, బహుజన సమాజ్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇండ్ల పోరాటానికి మద్దతుగా హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈదునూరి ప్రసాద్ లతో కలిసి బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర గత ఎనిమిది రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి బతకమ్మలతో నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. నేడు శనివారం రెండు పడక గదుల ఇండ్లు పంపిణీ చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులు పలు పార్టీల నాయకులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జమ్ముల శ్రీనివాస్, డోనుక దర్గయ్య, మర్క సాంబయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ శోభ, ధర్మన్న, అరుణ, రాధ, సాయిలు, వరలక్ష్మి, షమీనా, అమీనా, మంజుల, అఖిల్, భవాని, రేణుక, ఇల్లు లేని లబ్ధిదారులు గడ్డల మల్లయ్య, రేవూరి శీను, శ్రీలత, మంగళపల్లి కృష్ణ, సుమారు 300 మంది ఇల్లు లేని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన నూకల బాల్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుదుల సిద్దయ్య కుమారుని వివాహానికి హాజరైన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డిబచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,మట్టి బాలరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకల రమేష్, గోలకొండ నాగరాజు, జేరిపోతుల మధు, కొమ్ము నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## దేవి నవరాత్రి ఉత్సవాల్లో
## పాల్గొన్న శ్రీరాములు అందెల

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మీర్ పేట్ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించినటువంటి దుర్గాదేవి అమ్మవారిని లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములులి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతు నవరాత్రులు శక్తి స్వరూపిణి అమ్మవారిని ఆరాధించే పవిత్ర సమయమని, అందులో భాగంగా గ్రామాలలో జరిగే ఈ విధమైన కార్యక్రమాల ద్వారా భక్తుల బాధ్యతను, భక్తి భావాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బిజెపి ప్రధాన కార్యదర్శి ధ్యాసాని తిరుపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్ యాదవ్, బీజేవైఎం నాయకులు మనీష్ ముదిరాజ్, పల్లె ఆనంద్, పల్లె దినేష్, నవీన్ గౌడ్, శివకుమార్, హనుమంత్, అవినాష్, బబ్లు గౌడ్, సురేష్ గౌడ్, హరి గౌడ్, పల్లె చింటూ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా,సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు,గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.చాకలి ఐలమ్మకు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని,మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు,బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్,జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న,పడిగల కృష్ణవేణి, కృష్ణారావు,రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను,అన్నారపు వెంకటేశ్వర్లు,బాసటి హనుమంతరావు,మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు,అమర గాని వెంకటేశ్వర్లు,కూరాకుల నాగభూషణం,పేల్లూరి విజయకుమార్,కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్,కూరాకుల నాగభూషణం,భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు,దుంపటి నగేష్,మాచర్ల వేలాద్రి,బీరెల్లి సీతారాములు,దొనకొండ ముత్తయ్య,వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు,ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న,కాకులారం నరసింహారావు,అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు,ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని
## ఆవిష్కరించిన కార్తీక్ రెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అదేవిధంగా ఉర్సును పురస్కరించుకొని హజరత్ సయిద్ కమల్ షావలి ఆర్ఎచ్ దర్గాను కూడా సందర్శించడం జరిగినది.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ :-... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మని కొనియాడారు..



## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 26
చేగుంట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, లు . ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకుని రాక్షస రజాకార్లను భూస్వాములను, ధైర్యంగా ఎదుర్కొన్న దీరవనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు అని, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, రఫీ,రవి,చేగుంట గ్రామ అధ్యక్షుడు శంకర్, ఉప అధ్యక్షుడుయాదగిరి,రవి,బాలయ్య,సాదుల్ల,రాజు , శ్రీధర్, సాయిబాబా, శరత్,నర్సింలు,నవీన్,సంపత్, తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న
# దేప భాస్కర్ రెడ్డి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మబి 130వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు.చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు

# గడ్డం జగదీశ్వర్ కు ఘన సన్మానం



మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని//ఈ నెల 25న హైదరాబాద్ లోని లక్ష్మికాపూల్, బిర్లా ప్లానిటోరియం లోని, బాస్కర అడిటోరియం లో జరిగిన శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ వారి అధ్వర్యంలో జరిగిన నేషనల్ టీచర్స్ ఎర్నిటెన్స్ అవార్డు –2025 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన గడ్డం జగదీశ్వర్ ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎం. ఎ.సి. మంక కొమురయ్య జగదీశ్వర్ సేవలు కొనియాడుతూ ఘన సన్మానం చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన జగదీశ్వర్ ను ప్రతేకంగా అభినందించారు. శారణా ఎడ్యుకేషనల్ హైదరాబాద్ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జగదీశ్వర్ స్వగ్రామం కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం కొండపలకల గ్రామం. పూర్వపు కరీంనగర్ జిల్లాలో కూడా జిల్లా ఆంగ్లం రిసోర్స్ పర్సన్ రాణించిన గడ్డం జగదీశ్వర్ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా లో కూడా ఆంగ్లం సబ్జెక్ జిల్లా రిసోర్స్ పర్సన్, రామగుండం మండలం ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లి, అన్నపూర్ణ కాలనీ ఎన్. టి. పి. సి. లో ఆంగ్లం ఉపాధ్యాయుడు ఈ ప్రతిష్టాకరమైన అవార్డ్ అందుకున్న గడ్డం జగదీశ్వర్ ను జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సహదర ఉపాధ్యాయులు స్నేహితులు అభినందనలు తెలిపారు. జగదీశ్వర్ ఆంగ్లం సబ్జెక్టు బోరిస్తున్న ప్రతి ఇన్నోవేటివ్, లక్ష్యాత్మిక బోధన విధానాలను, టెక్నాలజీ బోధనా వ్యూహాలు, పాటిస్తూ విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్ లో మంచి మార్గ దర్శకత్వం వహిస్తు, అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ, ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలుస్తూ, ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ క్వాలిటీ ఎడ్యుకేషనల్ వ్యూహాలను అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యం కెవిచేరే విధంగా విద్యా ప్రణాళికలు రూపొందించాలని, అర్థవంతమైన బోధనా వ్యూహాలు అమలు చేయాలని తోటి ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తూ విద్యా రంగానికి గతంలో పది సంవత్సరాలు ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేసి వివిధ పాఠశాలల నుండి ప్రశంసలు అందుకొని ప్రస్తుతం 26 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందిస్తున్న, వీరు ఎక్కడ పనిచేసినా సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో వృదదీక్ష తో పనిచేస్తూ, ఇంటి0టా చదువుల పంట, పాఠం వింటారు కథ చెబుతారుఅవార్ట్ అనే కాకుండ గ్రామీణ కళాజ్యోతి అవార్డ్ శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా ప్రశంసలు ఇలా వివిధ సంస్థల ఆధ్వర్యంలో మన్ననలు, అవార్డ్స్ పొందుతూ ఆంగ్లం సబ్జెక్ జిల్లా, స్టేట్ రిసోర్స్ పర్సన్ గా, డిజిటల్ లెసన్ ప్రెజెంటర్ గా, రీజివల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఇండియా. బెంగుళూర్ లో నాలుగు నెలల పాటు సర్టిఫికెట్ ఇన్ ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచింగ్ శిక్షణ పొందిన వీరు, ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకుంటూ ఉపాధ్యాయులను, విద్యార్థులకు విద్యా విషయాలపై ప్రోత్సహిస్తూ ఇతను పనిచేసిన ప్రతి పాఠశాలలో "ఒక నిమిషం ఇంగ్లీషు మాట్లాడుట అంశమును ప్రత్యేర పఠనంగా డిజిటల్ టెక్నాం. అందిపుచ్చుకుంటూ, వాట్సాప్ గ్రూపులలో ఆంగ్లం సబ్జెక్ బోధన విధానాలను ప్రాథమిక, ప్రాథమికోన్నడ ఉన్నత పాఠశాలల ఆంగ్లం ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ ఉత్తేజిత పరుస్తూ, ఉపాధ్యాయ శిక్షణలైన విష్ణ, ఉన్నది, కెపాసిటీ బెర్లింగ్ ట్రైనింగ్ లలో, కాంప్లెక్ సమావేశాలలో టీచింగ్ బెర్నింగ్ మెటీరియల్ మేళాలు నిర్వహిస్తూ జిల్లా రిసోర్స్ వర్సన్ గా కీ రోల్ పోషిస్తూ, పెద్దపల్లి జిల్లా ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఫౌందర్గా గత పది సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు స్పెల్ బీ. ఇంగ్లీషు ఒలింపియాడ్ లాంటి సృజనాత్మక కార్యక్రమాలను చేసదురూ ఎల్లా పాస్ బుక్లెట్" లో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే ప్రత్యేక పరీక్షంశాలు రూపొందిస్తూ పుస్తకంలోని అంశముల రచయితగా రానిస్తూ, విద్యార్థుల ఆంగ్లం భాషలో సర్వతో ముఖాభివృద్ధికి, విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు, హరితహారం, మొక్కల పెంపకం, విద్యార్థుల కోసం కృషి చేస్తూ, సహ పాఠ్యంశాలు ఐన సాంస్కృతిక మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలలో హైదరాబాద్ మరియు మధ్యప్రదేశ్ లోని పచ్చరి లో స్కౌట్స్ అండ్ గైడ్స్ డ్రైవింగ్ కొన్సిటర్ శిక్షణ పొందిన వీరు పాఠశాలల్లో ఇంప్లిమెంటేషన్ చేస్తూ స్కౌట్స్ లక్ష్యాలు చెరవేరడానికి విద్యార్థుల్లో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందేలా అభివృద్ధి పధాన నడిపిస్తు, పెద్దపల్లి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సమగ్రశిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ గా సమర్థవంతంగా పనిచేసి, పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన వీరు జిల్లా, రాష్ట్ర అధికారులచే మన్ననలు పొందుచున్న గడ్డం జగదీశ్వర్ కు ఈ అవార్డ్ రావడం జిల్లా విద్యా సంస్థలు, విద్యాభిమానులు, విద్యార్థులు, యువత, మేరావులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు,



# మహిళా భక్తులు ఎంతో శ్రద్ధగా అఖండ భజన

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//సందర్భంగా గౌతమినగర్లోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో పూజారి మురళీధర్ శర్మ సంతోష్ శర్మ సందీప్ శర్మ అఖండ భక్తిశ్రద్ధలతోభజన నిర్వహించారు. గురు వారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక భక్తిశ్రద్ధలతో గీతాలను ఆల పించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కొమరవెల్లి లింగమూర్తి కొమురవె ల్లి లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి రాజయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు...

మన సాక్షి గొంతుక /తోరూర్ సెప్టెంబర్ 26.తొర్రూరు మండలపొలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పులిపాటి సోమలింగం గారి తల్లి గారు పులిపాటి సమ్మక్క అనారోగ్యంతో మృతిచెందగా, శుక్రవారం తొర్రూరు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, %ూాజూ% డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజ్, మండల మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఎస్.కె. అంకుష్, పులి వెంకన్న, పయ్యావుల రామ్మూర్తి,పులి సోమన్న, పందుల విజయ్ ,పులి విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# 5వ రోజు లక్ష్మీదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు

గండీడ్, సెప్టెంబర్ 26 (మన సాక్షి గొంతుక న్యూస్) గండీడ్ ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాల్లో 5వ రోజు అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి పూజా కార్యక్రమాలను బోయిని వరలక్ష్మి%–%కృష్ణయ్య దంపతులు నిర్వహించగా, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొని అమ్మవారి కరుణ కోసం ప్రార్థనలు చేశారు.



# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

మన సాక్షి గొంతుక సెప్టెంబర్26మహమ్మదాబాద్ప్రతినిధి:మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్, మండల కేంద్రంలో తెలంగాణ ధీరవనిత, రైతు హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ మాట్లాడుతూ, "ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు ఎప్పటికీ మార్గదర్శకం. నేడు ఎక్కడైనా అన్యాయం జరిగితే మనం కలసికట్టుగా గర్జించి హక్కుల కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సి. రాములు, మాదరి కురువ కృష్ణ, చంద్రశేఖర్, అనంతయ్య గుప్తా, నాగరాజు, రమేష్, శివయ్య, రాములు, ఈశ్వర్, చందు, ఎండీ బాబా తదితరులు పాల్గొని మహనీయురాలికి ఘన నివాళులు అర్పించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పేరిట అభివృద్ధి పథకాలు చేపట్టాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:గుర్రంపల్లి గ్రామవాసులు పోచం బావి మహేందర్ తండ్రి సాయన్న ఉన్నతమైన చదువులు చదివి రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, జిల్లాలలో, పలు గ్రామాలలో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయినిగా, మండల విద్యాధికారిగా, ప్రత్యేక అధికారిగా ఆరుట్ల, బండలేమూర్ ,చిన్నారెడ్డి గుడ, గ్రామాలలో విద్యాపరంగా అనేక ప్రజాసేవలో చేశారు. ప్రజల మన్ననలను, ప్రభుత్వ అభిమానాన్ని చురగొన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా రిటైర్డ్ జిహెచ్ఎం ఎంఈఓ పోచం భావి మహేందర్ మాట్లాడుతూ రజక కులం నుండి తెలంగాణ భూస్వామ్య పోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ జన్మదినం సందర్భంగా ప్రజలకు ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో చాకలి ఐలమ్మ పేరిట అనేక అభివృద్ధి పథకాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఓణీల వేడుక





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రం ఎస్సీ కాలనీ నందు మంద సత్తయ్య మరియమ్మల ముద్దుల కుమార్తె మంద త్రివేష కు ఘనంగా ఓణీల వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజి జెడ్పిటిసి సభ్యులు బానోతు కొండ మరియు వారి మిత్రబృందం అలాగే మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ఆర్సి ఇంచార్జ్ మంద అశోక్ రామలక్ష్మి దంపతులు హాజరై త్రివేషాకు నూతన వస్త్రాలు బహూకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, బిఆర్ఎస్ నాయకులు బానోతు హుస్సేన్,తేళ్లూరి రమేష్,అంతోటి రవి ప్రసాద్,ఎటూరి అచ్యుత్ పవన్,టైగర్,బాబాయిలు పిన్నామ్మలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు,త్రివేష స్నేహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా చాకలిఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంచాలలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ చీమల జంగయ్య ,అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, చెరుకు నర్సింహా, అశ్వల బాలరాజు, శ్రీనివాస్ నాయక్, పాండాల శ్రీనివాస్, మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత నవరాత్రుల్లో కుంకుమ పూజ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:పట్టణంలోని లక్ష్మిబాయ్ కుంట లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రుల ఉత్సవంలో భాగంగా భక్తులు శుక్రవారం కుంకుమ పూజలో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు చేసి కుంకుమ పూజలో పాల్గొనడం జరిగింది.వారు కోరుకున్న కోరికలను నెరవేర్చుకోవడానికి మహిళలు పిల్లలు కలిసి దుర్గాదేవిని భక్తి శ్రద్దలతో కొనియాడారు.స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి తురకయంజాల్: డీసీసీబీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో శుక్రవారం టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ప్రత్యేక పండుగగా జరుపుకుంటారని ఆయన అన్నారు. తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి తెలంగాణ ఆడపడుచులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ భాస్కర్ సుబ్రహ్మణ్యం, జిమ్ ఫణి శ్రీరామ్, డీజీఎంలు, ఏజీఎంలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పై పంట్టింపుల్లేని పాలకులు





మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:జనగామ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న హుస్నాబాద్ రహదారిపై గానుగుపహాడ్ వాగుపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని,అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి నాయకులు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ ఒక కోటి రూపాయల నిధులు లేక మూడు సంవత్సరాలుగా వంతెన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని దీని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అయినా అధికారులు పట్టించుకోవటం లేదని వాపోయారు.మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజాప్రతినిధులకు బ్రిడ్జి నిర్మాణం పై పట్టింపులు లేవన్నారు.ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేయలేని,చేయించలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు ఉన్నారంటే ఏం లాభం అని,పట్టింపుల్లేని నాయకులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సందీప్,తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించడమే ముఖ్య లక్ష్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్




కళాశాల,ధర్మక%శీ%చ జనగామ నందు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన మరియు కళాశాల స్టాఫ్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు.విద్యార్థుల హాజరు శాతం పెంచడం,చదువులలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం తో పాటు,క్రీడా,సాంస్కృతిక రంగాలలో రాణించాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ పావని కుమారి కోరారు.తెలంగాణ ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అబ్జర్వర్ కంజర్ల వసుంధర మేడం హాజరై విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఈ పేరెంట్స్ సమావేశం పారదర్శకంగా ఉపయోగపడే విధంగా ఉండాలని,బోర్డు కమిషనర్ కళాశాలల అభివృద్ధి కి నిధులు మంజూరు చేసిందని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని మరియు తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యార్థి అభివృద్ధి కొరకు చేస్తున్న వివిధ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రుల భాగస్వామ్యం, ప్రోత్సాహం ఉండేందుకే పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు జరిగిందని తెలిపారు.విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలను అందజేసి ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని స్టాఫ్ సెక్రటరీ యెలా శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్,సీనియర్ లెక్చరర్స్ వేముల శేఖర్,మహమ్మద్ ఆఫ్జాల్,స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, రజిత,ఆఫీస్ బాధ్యులు విష్ణు,స్కాలర్షిప్ ఇంచార్జి ముక్తాదిర్,గ్రూప్ ఇంచార్జి అధ్యాపకులు డాక్టర్ వరుధిని,డాక్టర్ నీతా,గణేష్,కాపర్తి శ్రీనివాస్,ఇశ్రాత్ భాను, నాగేందర్,కరుణాకర్, ప్రియదర్శిని,సబిహా బేగం,రేఖ, తిరుమలేష్, షహనాజ్,సురేష్, జ్యోతి మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హరినాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో పెళ్లి వేడుకలు గ్రామం రంగుండ్ల గ్రామస్తులైన సపవత్ పాండు మరియు కైకబాయ్ వారి కుమార్తెలైన కుమారి వెడ్స్ గణేష్ నూతన వధూవరులను దంపతులను ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్ దరావత్ స్వామి నాయక్ నరేందర్ భగవాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## నూతన తాసిల్దార్ శివప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అయిత పరంజ్యోతి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 26 మెదక్ జిల్లా చేగుంట మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్ ను ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, అయిత పరంజ్యోతి మాజీ ఎంపిటిసి హరి శంకర్, ఉన్నారు

## పోరాట స్పూర్తిని చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కొత్త కురుమ మంగమ్మ శివ కుమార్ నివాసంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కౌన్సిలర్ మంగమ్మ శివకుమార్, టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాడుగుల జంగయ్య,బంగారు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎరుకల రవి తదితరులు పాల్గొన్నారు.





## శీలం గంగరాజు పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన శీలం కోటేష్ యాదవ్ సోదరుడు శీలం గంగరాజు యాదవ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించినవారు అట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి వారి పార్ధివ దేవానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హైకోర్టు న్యాయవాది, ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు యాదవ సంఘం అధ్యక్షులు జానాపాటి సైదులు యాదవ్, గౌర్రెలకాపారుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ యాదవ్, హెడ్ కాన్స్టేబుల్ సంపత్ కుమార్ యాదవ్, రావుల రాము యాదవ్, మన్నెం కోటి గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.